www.jananinadam.com

RNI NO:TGTEL/25/A0870

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460

గురువారం 13 -08- 2026

సంపుటి : 2 సంచిక : 107

ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాష్ Editor: JADAV ROHIDAS

పేజీలు : 06

వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

## చంద్రబాబు విజినరీ లీడర్

### ఎంపి కలిశెట్టితో రాష్ట్రపతి ముర్మ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని.. అభివృద్ధికి అసలైన చిరునామా అంటూ కొనియాడారు. ఏ పని చేపట్టినా అద్భుతంగా చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు.

2వ పేజీలో...



## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

**మిలర్ల బ్లాక్ మెయిల్ ను ఎట్టి పరిస్థితిలో సహించం డిఫాల్టర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్12:** సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్స్ అబు బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్ కమిటీలో దీని పైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్స్ సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దశానిర్దేశం చేశారు. మార్కెట్లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం

## చర్చకు తానెప్పుడూ సిద్ధమే

### చర్చ లేకుండా చేస్తున్నదే విపక్షం

### హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఆగస్ట్12:** పార్లమెంట్ లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అవిత్ స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం త్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

2వ పేజీలో...



## బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు ఉదయ్ నాగరాజు సన్మానం

### పాల్గొన్న హరీష్ రావు

**సిద్దిపేట12:** బ్రిటన్ పార్లమెంట్ హౌస్ ఆఫ్ లార్డ్స్ కు ఎన్నికైన సిద్దిపేట ముద్దుబిడ్డ ఉదయ్ నాగరాజు రి పౌర సన్మాన కార్యక్రమం సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఉదయ్ నాగరాజు కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉదయ్ నాగరాజు తన పేరుకు తగ్గట్లే సార్థకత తీసుకొచ్చారు, తెలంగాణలో ఉదయించి బ్రిటన్లో వెలుగొందుతున్నారు.మన రెండు తెలుగు రాష్ట్రాల నుండి బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన మొట్టమొదటి వ్యక్తి ఉదయ్ నాగరాజని కొనియాడారు. ఎంతో కృషి పట్టుదల ఉంటే తప్ప అంత ఉన్నతమైన పదవి రాలేదు. ఉదయ్ ది నాది రెండున్నర దశాబ్దాల పరిచయం. ఆయన పెళ్ళికి కూడా హాజరయ్యాను. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా లండన్ నుండి ఉద్యమానికి మద్దతిచ్చారు. మనం ఎట్లా అయితే ఇక్కడ పోరాడామే ఆయన కూడా తన భాగస్వామ్యం అందించారని గుర్తు చేసుకున్నారు.ఉదయ్ నాగరాజు బ్రిటన్ లో మరింత ఉన్నతమైన పదవులు పొందాలని, అక్కడి ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరుకుంటున్నాను. ఉదయ్ నాగరాజు ఎంత దూరం వెళ్ళినా మన ఆచారాలను, సంప్రదాయాలను పాటించడం సంతోషంగా ఉంది. ఉదయ్ నాగరాజు కి సన్మానం చేయడం అంటే సిద్దిపేట ప్రజలకు, తెలంగాణకే కాకుండా యావత్ భారతీయులకు గర్వకారణం. పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యం అనేది ఉదయ్ ని చూస్తే తెలుస్తోంది, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి. ఉదయ్ నుండి యువత నేర్చుకోవాలి. చిన్న పల్లెటూరులో పుట్టి బ్రిటన్ పార్లమెంటు కు ఎన్నికయ్యారు. ఆయన కృషి, పట్టుదల, సేవలు ఆయనకు ఇంత ఉన్నతమైన స్థానం అందించాయి. ప్రతి మనిషిలో కూడా సామర్థ్యం ఉంటుంది. వాటిని వెలికితీసి కష్టపడి విజయం సాధించాలని అన్నారు.

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ...

### ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 12:** భారత మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింగ్తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం–ఒకే ఎన్నిక దిశలో రామ్నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ, వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.



## మహిళా బిల్లు ముద్దు... డీలిమిటేషన్ వద్దు

2వ పేజీలో...

### ప్రస్తుత సంఖ్య ఆధారంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు

### తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ తీర్మానం

**చెన్నై, ఆగస్ట్ 12 :** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా తమిళనాడు ప్రభుత్వం వరుస తీర్మానాలను ప్రవేశపెడుతోంది. మొన్న రాష్ట్రగీతం, నిన్న నీట్.. నేడు డీలిమిటేషన్పై తీర్మానాలను తీసుకువచ్చింది.లోరసభ నియోజకవర్గ పునర్విభజన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. డీలిమిటేషన్ కు తాము అంగీకరించేదే లేదని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్న తమిళనాడుకు డీలిమిటేషన్ నష్టం జరుగు తుందని అన్నారు. జనాభా ఆధారంగా నియోజకవర్గ పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నిటికీ నష్టమని చెప్పారు. ఈ తీర్మానంలో సీఎం విజయ్ మొత్తం మూడు డిమాండ్లు కేంద్రం ముందుంచారు. లోక్సభ సీట్ల సంఖ్యను ఎప్పటికీ 543 వద్ద స్తంభింపజేయాలని అన్నారు. రాష్ట్రాలకు ప్రస్తుతమున్న ఎంపీ సీట్ల సంఖ్యను శాశ్వతం చేయాలని అన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకురావాలని అన్నారు. నియోజకర్గాల పునర్ వ్యవస్థీకరణ కోసం.

## సిఎం రేవంత్తో లెఫ్టినెంట్ జనరల్ సి. రాజేష్ పుష్కర్ భేటీ

### ఆర్మీరిక్రూట్మెంట్లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి

### అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ -ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి. రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాలఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు.

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

### మేం టి హబ్‌ను తెస్తే..వారు అనుముల హబ్స్ దోపిడీ

### మరోమారు ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్నును నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో

# మహిళా బిల్లు ముద్దు.. డీలిమిటేషన్ వద్దు

మొదటి పేజీ తరువాయి

కేంద్రం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకించింది. అదే సమయంలో మహిళా రిజర్వేషన్కు మద్దతు ఇచ్చింది.. ప్రస్తుతమున్న 548 సీట్లతోనే దానిని అమలు చేయాలని విజయ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేశాయని ఈ సందర్భంగా సీఎం సీఎం విజయ్ విజయ్ అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే నష్టం వాటిల్లోనని" హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్సభ స్థానాలను అలాగే కొనసాగించాలి. ప్రతి రాష్ట్రానికి ప్రస్తుతం కేటాయించిన స్థానాలను శాశ్వతం చేయాలి. రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రం ముందు మూడు డిమాండ్ల ఉంచారు. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లను 2029 సార్వత్రిక ఎన్నికలకు ముందే కల్పించడానికి పార్లమెంటు ఆమోదం కోసం రేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తోంది. 543 లోక్సభనియోజకవర్గాలను పునర్విభజించి 816కి పెంచే ప్రతిపాదనపైనా అడుగు ముందుకు వేయాలని మాస్తోంది. ఈ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో రాజకీయ సమీకరణాల మార్పులతో ఎన్డీయే బలం మరింత పెరిగిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో, కేంద్రం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లును తెచ్చేందుకు మరోసారి ప్రయత్నిస్తుందన్న వార్తలు వచ్చాయి. అయితే, డీలిమిటేషన్న దక్షిణాం రాష్ట్రాలు మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాధాన్యాన్ని సంతపెంచుకుంది

# చేపల పెంపకం ద్వారా మహిళా సంఘాలకు అదనపు ఆదాయం



**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ఆగష్టు12:** స్వయం సహాయక సంఘాల మహిళలు చేపల పెంపకం, పాడి పొలాల ఏర్పాటు ద్వారా అదనపు ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.బుధవారం జిల్లాలోని లింగాపూర్ మండలం జాముల్ ధార గ్రామంలో ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా జల వనరుల అభివృద్ధి భాగం క్రింద గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంట కుంట, ఊట కుంటలలో స్వయం సహాయక మహిళా సంఘాల అనుసంధానంతో చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుద్మెత విశ్వనాథ్ లతో కలిసి పాల్గొని చేప పిల్లలను ఊట కుంటలలో వదిలారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో పలు ప్రాంతాలలో లోటు వర్షపాతం నమోదు అవుతున్నందున వి.బి.జి.రామ్ జి పథకం ద్వారా భూగర్భ



నీటి మట్టం పెరుగుదల కొరకు ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, పంట కుంటల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. కుంటలలో నీరు నిలవడం ద్వారా మహిళా సంఘాల సభ్యులు చేప పిల్లల పెంపకంతో అదనపు ఆదాయాన్ని పొందడమే కాకుండా భూగర్భ నీటి మట్టాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పెద్ద ఎత్తున ఊట కుంటలు, పంట కుంటల నిర్మాణాలు చేపట్టడం ద్వారా అర్హులైన కూలీలకు పని దినాలు లభిస్తాయని, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు.ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను స్వయం సహాయక సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు విభిన్న రంగాలలో రాణించాలని, ప్రతి ఒక్క మహిళ స్వయం సహాయక సంఘంలో చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, సర్పంచులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

**వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం**

**అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్**

**మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, ఆగస్ట్ 12:** తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమా వేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొ న్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేబీఆర్పై మండిపడ్డారు.కేసీఆర్ ఫాం హౌస్లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్ బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

# చర్చకు తానెప్పుడూ సిద్ధమే

మొదటిపేజీ తరువాయి...

అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుదవారం విలేకరులతో మాట్లాడుకూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి ఇలనుంచి గురువారం మద్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ఆయనప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే చర్చ జరవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బుధవారం పార్లమెంట్ మాట్లాడుతూ... 'సమావేశాలు మొదలైన నాటినుంచి పార్లమెంట్ కు వస్తున్నాను. నా కూర్చుంటున్నాను. పార్లమెంట్ కార్యక్రమాలు సజావుగా జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటుంటే.. ఎవరైనా ఏం చేస్తారు? వాళ్లు చర్చ జరగడానికి దీన్ని బట్టి ఎవరు సాగిపోతున్నారో ప్రజలే అర్థం చేసకుంటారని అన్నారు. చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోకసభ స్పీకర్ ఓం బీర్లాకు లేచి రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంబించవచ్చని... రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతేగురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో 'కనిపించడం లేదు', 'పారిపోయారు'. వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై వర్మకు రావాలని ప్రతిపక్ష నేత గాంధీని ఉద్దేశించి సవాల్ చేశారు. అమితే వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎయ్ రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నిద్యార్థులపై లారీ వార్డ్ ఎవరు చేశారు కాల్పులకు ఆదేశించింది ఎవరు?. 20 రోజులుగా అమిత్ షా ఎందుకు మాట్లాడలేదు. పార్లమెంట్ ముగిసే సమయానికి అమితి భ్రామాలు అనుతున్నారు' అంటూ రాహుల్ మండిపడ్డారు.

# శాతవాహన యూనివర్సిటీకి మూడు బంగారు పతకాలు తీసుకొచ్చిన వీసీ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్‌ను ఘన సన్మానం



**కరీంనగర్ ఆగస్టు 12:** అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం.శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ గారులి అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించి స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చెన్నమల చైతన్య గారు, పూర్వ సైన్స్ కాలేజ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ గారు, బీఎస్ఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ లింగంపల్లి మహేష్ గారు, పూర్వ ఆర్ట్స్ కాలేజ్ ప్రెసిడెంట్ గుంటి సతీష్ గారు కలిసి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ గారిని ఘనంగా సన్మానించారు. అమెరికా పర్యటనలో శాతవాహన యూనివర్సిటీ విద్యా, పరిశోధన, అభివృద్ధి అంశాలను అంతర్జాతీయ వేదికపై పరిచయం చేయడంతో పాటు, యూనివర్సిటీకి మూడు బంగారు పతకాలు తీసుకురావడం అభినందనీయమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు.ఈ ఘనత శాతవాహన యూనివర్సిటీతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు ఎంతో గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చెన్నమల చైతన్య గారు మాట్లాడుతూ, శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి కోసం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ గారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసి యూనివర్సిటీకి మూడు బంగారు పతకాలు తీసుకురావడం ఆయన నాయకత్వానికి, కృషికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో శాతవాహన యూనివర్సిటీ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, పరిశోధన రంగంలో మరిన్ని అవకాశాల కల్పన కోసం జేఏసీ తరఫున నిరంతరం కృషి చేస్తామని నాయకులు తెలిపారు.శాతవాహన యూనివర్సిటీకి మరింత జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ గారికి జేఏసీ నాయకులు హృదయపూర్వక స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు.

# రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

మొదటిపేజీ తరువాయి...

బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంఫ్లాయిస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్ల విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి.



తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# చెన్నై బుల్లెట్ రైలు కారిడార్లో నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని చేర్చాలి

**కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ను కోరిన ఎంపి చామల**



**న్యూఢిల్లీ12:** బుధవారం నాడు న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసారు. హైదరాబాద్-చెన్నై బుల్లెట్ రైలు కారిడార్లో నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని చేర్చే విషయాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేసారు.గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్కు బదులుగా ఇప్పటికే ఉన్న ఎన్హెచ్-65 (ఔఊ-65) కారిడార్ గుండా ఈ మార్గాన్ని నిర్మిస్తే, ఆ ప్రాంతంలోని పట్టణాలు, వాణిజ్య కేంద్రాలు మరియు ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు.ఈ విధంగా మార్గాన్ని మళ్లించడం ద్వారా భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలకు ఈ ప్రాజెక్ట్ ద్వారా పూర్తి ప్రయోజనాలు చేకూరుతాయని కోరడం జరిగింది. ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయనను అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఎంపి చామల పాటు నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ ఆగష్టు 12:** 2025--26 వానకాలం, రబీ సీజన్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రైస్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం అధికారులతో కలిసి రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్షలో ఇప్పటివరకు పూర్తయిన సీఎంఆర్, మిగిలిన పరిమాణంపై వివరాలు తెలుసుకున్నారు. ఎఫ్‌సీఐ గోదాములకు బియ్యం తరలింపులో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైల్వే వ్యాగన్లు అందుబాటులోకి వచ్చిన వెంటనే బియ్యం తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గోదాముల్లో సీఎంఆర్ బియ్యం నిల్వ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.



# చంద్రబాబు విజినరీ లీడర్

మొదటిపేజీ తరువాయి...

నిరంతర శ్రమ, దార్శనికత కలిగిన చంద్రబాబు.. నిజమైన అభివృద్ధికి చిరునామా అని అభివర్ణించారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబం కలిసింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్కు 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్కు ఎంపీ అందజేశారు. పుస్తకంలోని ఫొటోలను ముర్ము ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగానే ఏపీ సీఎంపై ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాకుండా, 'అప్పలనాయుడిని చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లే ఉంది' అని రాష్ట్రపతి అన్నారు. పార్లమెంట్కు సైకిల్పై రావడం, 100 శాతం హాజరుపై ఎంపీని ద్రౌపది ముర్ము అభినందించారు.

# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

మొదటిపేజీ తరువాయి...

రేవంత్రెడ్డి నిర్దేశిరవారు, అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింది ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు.

# ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**బెజ్జూర్ మండలం సోమిని ఆశ్రమ పాఠశాలలో రాత్రి బస చేసిన డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ**
**విద్య, వైద్యం, భోజనం, వసతులపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన**





**జననినాదం,కాగాజ్‌నగర్12:** కాగాజ్‌నగర్ డివిజన్ పరిధిలోని వివిధ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ విస్తృతంగా సందర్శించి పాఠశాలల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంగళవారం సాయంత్రం తొలుత బెజ్జూర్ ఆశ్రమ పాఠశాల బాలికల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ అనంతరం సోమిని ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చేరుకున్నారు. అక్కడ విద్యార్థులతో కలిసి సాయంత్రం భోజనం చేసి, రాత్రి పాఠశాలలోనే బస చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వసతి సౌకర్యాలు, భోజనం, ఆరోగ్య పరిస్థితులు తదితర అంశాలను పరిశీలించి పాఠశాల స్థితిగతులను సమీక్షించారు. బుధవారం ఉదయం సోమిని నుంచి సోమిని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎట్టిగూడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ప్లేట్లను అందజేశారు. అనంతరం కామర్గాం, ఏలూర్, నల్లపల్లి, కుంటన్ మానేపల్లి, ఖేతిని ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థుల ఆరోగ్యం, భోజన నాణ్యత, పాఠశాల భవనాలు, వసతి సౌకర్యాలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వైద్య సేవలు, పౌష్టికాహారం, సురక్షితమైన వసతి కల్పించడమే గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా జాదవ్ అంబాజీ పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లోనే బస చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన డీడీ చర్య పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# పేద గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

**పేద గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు**
**జీవనోపాధి యూనిట్లతో ఆర్థికంగా ఎదిగేలా ప్రోత్సాహం**
**మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం**
**: కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,సిర్పూర్(యు),లింగాపూర్ఆగష్టు 12:** జిల్లాలోని అర్హులైన పేద గిరిజన కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ కె.హరిత తెలిపారు. తెలంగాణ సమ్మిళిత జీవనోపాధుల కార్యక్రమం ద్వారా గిరిజన కుటుంబాలకు వివిధ ఉత్పాదకత యూనిట్లు అందించి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం లింగాపూర్ మండలం చోర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ కె.హరిత, ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌లతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ సమ్మిళిత జీవనోపాధుల కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన కుటుంబాలకు ఉత్పాదకత యూనిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిర్యాణి, లింగాపూర్ మండలాల్లోని ఎంపిక చేసిన గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన గిరిజన కుటుంబాలను గుర్తించి వారికి పింఛన్లతో పాటు గేదెలు, మేకల పెంపకం వంటి జీవనోపాధి మార్గాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే పిండి గిర్నీల ఏర్పాటు ద్వారా కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**మహిళా సంఘాలకు ప్రోత్సాహం...**

మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి రంగాల్లో మహిళా సంఘాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజనలో భాగంగా మహిళా సంఘాల అనుసంధానంతో చోర్‌పల్లి గ్రామంలోని ఊటకుంటలో చేప పిల్లలను విడుదల చేశారు. వంట కుంటలు, ఊటకుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణంలోనూ స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.



**మొక్కలు నాటి సంరక్షించాలి**

అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. భావితరాలకు సమతుల్యమైన, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, స్వయం సహాయక సంఘాల మహిళలు, సర్పంచులు,మర్సుకోల అనసూయ,జుగాదిరావు,జైనూర్ సర్పంచులు ప్రకాష్,మాజీ సర్పంచులు మనోహర్,జంగు గ్రామమనులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 12:** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, మూత్రశాలలు, వసతి, వంటశాల, సామాగ్రి నిల్వ గది, పరిసరాలతో పాటు కొనసాగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మత్తు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పూర్తి కాబడిన భోజనశాలను పరిశీలించి విద్యార్థుల సౌకర్యార్థం వినియోగించాలని, అదనపు గదుల పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మధ్యాహ్న భోజనం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాల, మూత్రశాలలు, కొనసాగుతున్న అదనపు గదుల పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం అయినందున పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో పాఠశాల భవనం

## విద్యార్థుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 12:** గిరిజన గ్రామాల్లో ప్రభుత్వ విద్యా వసతులు అందని ద్రాక్షగా మారాయని, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను వెంటనే పునర్నిర్మించి విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. కెరమెరి మండలం ఇందాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్, గ్రామస్తులతో కలిసి జిల్లా విద్యాధికారి సదానందం చారికి కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఇందాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 86 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నప్పటికీ, వారికి సరిపడా తరగతి గదులు, ఉపాధ్యాయులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు లేకపోవడం దారుణమన్నారు. పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొందన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించడంతో పాటు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పాఠశాల భవనాన్ని అధికారులు వెంటనే పరిశీలించి ప్రమాదకర పరిస్థితిలో ఉన్న భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దుర్గం దినకర్ కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సంయుక్త కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి, ఇందాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గం బచ్చయ్య, ఉప సర్పంచ్ మోహర్లే మోహన్, అదే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగష్టు 12:** కెరమెరి మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్ మాదిగ ఆదేశాల మేరకు ఈ కమిటీ నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కెరమెరి మండల ఇన్‌చార్జి పిట్టల సత్యనారాయణ మాదిగ, నిట్టూరి శ్రీశైలం మాదిగ, ఆసిఫాబాద్ మండల ఇన్‌చార్జి జిల్లపల్లి మహేష్ మాదిగ, వాంకిడి మండల ఇన్‌చార్జి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడిగా రామిల్ల రాహుల్ మాదిగను ఎంపిక చేశారు. అలాగే కమిటీలో తిరుసుల్లా ఆకాష్ మాదిగ, కంబాల వినేష్ మాదిగ, వడ్లూరి సాగర్ మాదిగ, రవి మాదిగ తదితరులు సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగల హక్కులు, సామాజిక న్యాయం, రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏమ్మార్పీ స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగార్థులకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

**జిల్లాలో 139 పోలీసు పోస్టులు.. 15న ప్రవేశ పరీక్ష**
**పేద, గ్రామీణ, గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి**
**: ఎస్పీ నితికా పంత్**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి ఆగష్టు 12:** పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న జిల్లా యువతకు జిల్లా పోలీసు శాఖ శుభవార్త అందించింది. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖ తదితర విభాగాల్లో 7,437 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ పోలీసు రిక్రూట్‌మెంట్ కోచింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ నితికా పంత్, తెలిపారు. జిల్లాలో మొత్తం 139 పోలీసు పోస్టులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో సివిల్ కానిస్టేబుల్ 87, ఏఆర్ కానిస్టేబుల్ 40, ఫైర్ ఫైటర్స్ 9, జైల్ వార్డర్ 3 పోస్టులు ఉన్నాయని వివరించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు.

**ఉచిత వసతి, శిక్షణ...**

పోలీసు ఉద్యోగాలకు ఎంపికయ్యేలా యువతను తీర్చిదిద్దేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అర్హత కలిగిన ఫిజికల్ ట్రైనర్లతో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్పీ తెలిపారు. శిక్షణలో భాగంగా ఉచిత వసతి, తరగతి బోధన, శారీరక శిక్షణతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసు ఉద్యోగం సాధించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

**15న ప్రవేశ పరీక్ష...**

పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ సమీప పోలీస్‌స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఆగస్టు 15న ప్రవేశ పరీక్ష నిర్వహించి, అందులో ప్రతిభ కనబరిచిన వారిని ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్‌కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా స్థలం, ఇతర పూర్తి వివరాలను తరువాత తెలియజేస్తామని పేర్కొన్నారు. "పోలీసు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది సువర్ణావకాశం. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి శ్రమించాలి. శిక్షణను పూర్తిగా వినియోగించుకుని తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి" అని ఎస్పీ నితికా పంత్ యువతకు పిలుపునిచ్చారు.

# మొక్కలు నాటి.. సంరక్షించాలి

**ఎంపీవో ప్రశాంత్**



**జననినాదం,తిర్యాణి 12:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఎంపీవో ప్రశాంత్ అన్నారు. బుధవారం నాయకపుగూడ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎదుల సుమలత, ఉపసర్పంచ్ పవన్‌నంద ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ప్రేమల, పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, సీసీ సంతోష్, కాటనేని విమల, ఎదుల శ్రీనివాస్, వీవోఏ విజయకుమారి, టీచర్ చిన్నయ్య, పేసా మొబిలైజర్ వెంకటేష్, ఆశా కార్యకర్త సరస్వతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రతి కేసు దర్యాప్తు పురోగతిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలి**

**విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవు: సీపీ అంబర్ కిషోర్ ఝూ**



గోదావరిఖని : పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, నాణ్యమైన దర్యాప్తు ద్వారా నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులను ఆదేశించారు.విధుల్లో అలసత్వం,నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝూ ఆధ్వర్యంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా కమిషనరేట్ పరిధిలోని పెండింగ్ కేసులు,నిందితుల అరెస్టులు,దర్యాప్తు పురోగతి,నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న, పాత కేసుల దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.సీసీటీఎన్ఎస్ 2.0లో ప్రతి కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు,దర్యాప్తు అధికారులు సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. నిందితుల అరెస్టుల్లో ఎలాంటి జాప్యం చేయరాదని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, ఎన్‌డీపీఎస్ కేసులు, నేరాల పెరుగుదలకు సంబంధించిన కేసులు,కీలక నివేదికల పెండింగ్ అంశాలపై డీసీపీలు, ఏసీపీలు తమ పరిధిలోని కేసులను సీసీటీఎన్ఎస్ ద్వారా క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఈ-సమన్లను త్వరితగతిన పరిష్కరించి,వాటి పురోగతిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.ఆస్తి సంబంధిత కేసులు,చిట్‌ఫండ్, ఆర్థిక నేరాలు, సీఎంఆర్ బియ్యం అక్రమ మళ్లింపు కేసుల్లో ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, నిందితుల అరెస్టులు తదితర పెండింగ్ అంశాలను సమీక్షించారు.ఆర్థిక నేరాల్లో ఆస్తుల గుర్తింపు,స్వాధీనం, జప్తుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్థిక నేరాల కేసుల్లో నిబంధనల ప్రకారం ఆస్తుల జప్తు ప్రక్రియను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు.కొత్త నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఇతర రాష్ట్రాలు,జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ కేసుల దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని ఆదేశించారు.సైబర్ నేరాలు, సమాచార సాంకేతికతకు సంబంధించిన కేసులను నిర్దేశిత ప్రామాణిక విధానాల ప్రకారం నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. జీఆర్ఎం,ఎంఆర్ఎం పనితీరును మెరుగుపరుచుకోవాలని,సమన్వయ పోర్టల్‌పై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.ప్రతి ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పేకాట,ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం అక్రమ తరలింపు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది 24 గంటలూ, వారంలో ఏడు రోజులూ ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని సీపీ తెలిపారు.సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు.నేరం జరిగిన వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి,ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,వారికి పోలీసులపై నమ్మకం, భరోసా కలిగేలా వ్యవహరించాలని ఆదేశించారు.పోలీసుల ప్రవర్తనే పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని సీపీ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యానికి ఎలాంటి తావివ్వకూడదని తెలిపారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఏసీపీ సి. హెచ్.శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి,ఏఆర్ ఏసీపీ ప్రతాప్‌తో పాటు ఇతర సీఐలు,ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో అరటి మొక్కలు నాటిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ 12:** కరీంనగర్ నగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అరటి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, చిన్నప్పటి నుంచే ప్రకృతిపట్ల ప్రేమ, చెట్ల పట్ల బాధ్యతాభావం అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాలలు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను పెంపొందించే కేంద్రాలుగా ఉండాలని ఆయన అన్నారు.పాఠశాలకు 200 అరటి మొక్కలను రంగు సంపత్ ఇవ్వడం జరిగింది.అనంతరం విద్యార్థులకు సువర్ణప్రాశన చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న విద్యా, ఆరోగ్య, పర్యావరణ కార్యక్రమాలను మేయర్ అభినందించారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్,బొడ్ల శ్రీనివాస్,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్, ఏపీపీ చంద్ర, మాసం గణేష్, దేవసాని సరస్వతీ సత్యనారాయణ , పాఠశాల ప్రధానాచార్యులు మోర రణదీర్ , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## పీఎం ఏక్తా (యూనిటీ) మాల్ వద్ద బీఆర్ఎస్ ఆందోళన



**హైదరాబాద్12:** హైదరాబాద్ రాయదుర్గంలో ప్రతిపాదించిన పీఎం ఏక్తా (యూనిటీ) మాల్ ప్రాజెక్టు టెండర్లలో భారీ కుంభకోణం మరియు ఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆ టెండర్లను రద్దు చేయాలని బీఆర్ఎస్ (ఃఖీూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు....ఈ రోజు రాయదుర్గం భూముల వద్ద ఆందోళన చేపట్టిన దాసోజు శ్రవణ్, శంబిపూర్ రాజు.. బీఆర్ఎస్ శ్రేణులు.. రాయదుర్గంలోని అత్యంత విలువైన 6.30 ఎకరాల ప్రభుత్వ భూమి లో మొత్తం సుమారు 27 లక్షల చదరపు అడుగులు నిర్మాణం జరుపుటకు నిర్ణయం.. అంచనా వ్యయం: భూమి విలువ కాకుండా దాదాపు రూ. 2,059.81 కోట్లు.కేంద్ర సహాయం: కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం రూ. 202 కోట్ల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది...బీఆర్ఎస్ ప్రధాన అభ్యంతరాలు ౖ ఆరోపణలుఈ ప్రాజెక్టులో ప్రభుత్వానికి దక్కే బిల్ట్-అప్ ఏరియా కేవలం 9 లక్షల చదరపు అడుగులు కాగా, ప్రైవేట్ డెవలపర్‌కు ఏకంగా 18 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని (ప్రభుత్వ వాటా కంటే రెట్టింపు) కేటాయించడంపై బీఆర్ ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు...పీపీపీ మోడల్‌లో టెండర్ నిబంధనలను ప్రైవేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మార్చేసిందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో లీజు ప్రాతిపదికన ఇస్తుంటే, ఇక్కడ ఏకంగా అమ్ముకునే వెసులుబాటు ఇచ్చారని విమర్శించారు...కేంద్ర నిధుల దారి మళ్లింపు: కేంద్రం ఇచ్చే రూ. 200 కోట్ల వడ్డీ లేని రుణాన్ని తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ద్వారా నేరుగా ప్రైవేట్ డెవలపర్‌కు బదిలీ చేసేందుకు నిబంధనలు రూపొందించారని, ఇది కేంద్ర పథక నియమాలకు విరుద్ధమని పేర్కొన్నారు. నిధుల దుర్వినియోగం: ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ, సర్వేలు, మరియు అనుమతుల పేరుతో ఇప్పటికే చేసిన ఖర్చులను కేంద్ర నిధుల నుండి సర్దుబాటు చేసుకునే వెసులుబాటు కల్పించడాన్ని తప్పుబట్టారు..ల్యాండ్ ఇష్యూ (భూ వివాదం ౖ కూల్చివేతలు)ఈ యూనిటీ మాల్ నిర్మాణ స్థలానికి సంబంధించి గతంలో (2024 ఆగస్టులో) పెద్ద వివాదం నడిచింది. మాల్ నిర్మాణానికి కేటాయించిన స్థలంలో ఉన్న కొన్ని నిర్మాణాలను అక్రమ కట్టడాలంటూ అధికారులు జీహెచ్‌ఎంసీ సాయంతో కూల్చివేశారు. అయితే, ఈ భూమి తమ సొంత పట్టా భూమి అని, ఇన్యామ్ రద్దు చట్టం కింద దీనిపై స్పష్టత లేదని 'హైదరాబాద్ టానరీస్' అనే సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లను కూల్చివేశారని బాధితులు ఆందోళన చేశారు...బీఆర్ఎస్ డిమాండ్లు:కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో, ఈ టెండర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, కాగ్ (అండ) లేదా ఇతర స్వతంత్ర సంస్థలతో విచారణ జరిపించే వరకు కేంద్ర నిధుల విడుదలను నిలిపివేయాలని కోరారు

## ఆసుపత్రి వెళ్లేందుకు గర్భిణీ కష్టాలు

### డోలిలో వాగు దాటించిన గ్రామస్తులు





**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగష్టు 12:** భారీ వర్షాలతో వాగులు పొంగిపొర్లుతుండటంతో 8 నెలల గర్భిణిని ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కెరమెరి మండలానికి చెందిన కోడప రామేశ్వరీ (భీంరావు భార్య) గత రెండు రోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. పరిస్థితి విషమించడంతో ఆమెను అత్యవసరంగా ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అయితే రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగుల్లో వరద ఉధృతి పెరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గర్భిణిని వాగు దాటించి ఆస్పత్రికి తరలించడం సవాలుగా మారింది. పరిస్థితిని గుర్తించిన ఆశా కార్యకర్త కోడప ధర్మీబాయి గ్రామస్తుల సహకారంతో గర్భిణిని డోలిలో మోసుకుంటూ వాగు దాటించారు. అనంతరం అక్కడి నుంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరీక్షించిన వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు.అత్యవసర వేళ ఆదుకున్న ఆశా కార్యకర్తవరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో గర్భిణిని డోలిలో తరలించాల్సి రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అత్యవసర సమయంలో స్పందించి గర్భిణిని సురక్షితంగా వాగు దాటించడంలో సహకరించిన ఆశా కార్యకర్త ధర్మీబాయిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. వర్షాకాలంలో మారుమూల గ్రామాల్లో ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా, వైద్య సేవలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ ఆగస్టు12:** ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయాన్ని, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాలలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు.పాఠశాలల పరిసరాలను, కిచెన్, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. కేజీబీవీ పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. సువిశాలమైన ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అన్ని వసతులతోకూడిన క్రీడా మైదానంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి, మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలల ప్రవేశ మార్గంలో ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేజీబీవీ లో బాలికల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఇతర విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించే విషయమై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడతానని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ప్రహరీ గోడ నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా గల అన్ని కేజీబీవీలలో ఆర్.ఓ ప్లాంట్లు, సోలార్ హీటర్లు వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో వరి ధాన్యం, ఇతర కూరగాయలను సాగు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను అభినందించారు. బాలికల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ లను ను సందర్శించి, విద్యార్థినులకు ఆంగ్లం సబ్జెక్ట్ లో పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దత్తాత్రి, ఎంఈఓ గాలప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు ఉన్నారు.

## అన్ని విధాలా సహకరిస్తాం

### నాయకపుగూడ సర్పంచ్ ఎదుల సుమలత

**జననినాదం, తిర్యాణి 12:** అంగన్‌వాడీ చిన్నారుల విద్యాభివృద్ధి, సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున అన్ని విధాలా సహకరిస్తామని సర్పంచ్ ఎదుల సుమలత అన్నారు. నాయకపుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వారి విద్యాభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారుల సంక్షేమం కోసం పంచాయతీ తరఫున నిరంతరం సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్ నంద, అంగన్‌వాడీ టీచర్ ప్రేమల, పంచాయతీ కార్యదర్శి



సాయికృష్ణ, సీసీ సంతోష్, కాటనేని విమల, ఎదుల శ్రీనివాస్, వీఓఏ విజయకుమారి, పీఈఎస్‌ఏ మొబైలైజర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిరావాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్

**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి ఆగష్టు 12:** కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కెరమెరి మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాహిత్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా కెరమెరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు సకాలంలో కార్యక్రమానికి హాజరై కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన మనవి చేశారు.కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కార్యాలయం అందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యకలాపాలకు కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యాలయ



ప్రారంభోత్సవాన్ని పార్టీ శ్రేణులంతా తమ కార్యక్రమంగా భావించి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కెరమెరి మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాహిత్ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు.

# హక్కుల సాధనకు పోరాటం ఉద్ధృతం చేయాలి

**గ్రామస్థాయి నుంచి ఎంఆర్పీఎస్‌ను బలోపేతం చేయాలి**

**జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్**



**జననినాదం,తిర్యాణి 12:** మాదిగల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని ఎంఆర్పీఎస్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్ అన్నారు. ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తిర్యాణి మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం దక్కేలా సంఘం నిరంతరం పోరాడాలన్నారు. గ్రామస్థాయి నుంచి ఎంఆర్పీఎస్‌ను పటిష్ఠం చేసి మాదిగల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, నూతన కమిటీ నాయకులు ఐక్యంగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ముందుగా నూతన కమిటి మండల అధ్యక్షుడిగా పుల్లూరి శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేర్ల ఎల్లయ్య, అధికార ప్రతినిధిగా దేవునూరి నర్సయ్య, ఉపాధ్యక్షులుగా చిలుక లక్ష్మన్, అయిల్లా మల్లేష్, ఉసనపల్లి లక్ష్మన్, ప్రధాన కార్యదర్శులుగా మల్యాల అరవింద్, గోడిసేలా సాయిరాజ్, పులి వెంకటేష్, ప్రచార కార్యదర్శులుగా జుల విజయ్, ఊసునపల్లి చిరంజీవి, ఇప్ప లింగయ్య, వేల్పుల రాజశేఖర్, కరిగంటి రమేష్, వడ్లురి తిరుపతిని ఎన్నుకున్నారు.

# అనధికార ఫిజియోథెరపీ ప్రాక్టీస్‌పై డిఎంఎచ్‌ఓ కి ఫిర్యాదు



**జననినాదం, మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 12 :** జిల్లాలో అర్హతలు, సంబంధిత వృత్తిపరమైన రిజిస్ట్రేషన్ లేకుండా ఫిజియోథెరపీ సేవలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై మంచిర్యాల జిల్లా అర్హత కలిగిన ఫిజియోథెరపిస్టుల తరఫున జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (ఐవీనూ)కు ఫిర్యాదు అందజేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డా. యెగ్గన్న శ్రీనివాస్ సమక్షంలో ఫిర్యాదును అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డా. నీలం సురేందర్, డా గొట్టేశ్యాంసుందర్ డా. అజయ్ కుమార్, డా. ఓదేలు, డా. తేజస్విని, డా. అనిల్, డా. దుర్గాప్రసాద్ తదితర అర్హత కలిగిన ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో అవసరమైన విద్యార్హతలు, వృత్తిపరమైన రిజిస్ట్రేషన్ లేకుండానే ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నారనే ఆరోపణలపై జిల్లా వ్యాప్తంగా సమగ్ర తనిఖీలు నిర్వహించాలని వారు కోరారు. ప్రత్యేకంగా లక్షెట్టిపేటలోని స్టార్ ఫిజిఓథెరపీ సెంటర్లో విజయ్ కుమార్ అందిస్తున్న సేవలకు సంబంధించిన విద్యార్హతలు, రిజిస్ట్రేషన్, సేవల పరిధిని అధికారికంగా పరిశీలించాలని ఫిర్యాదులో కోరారు. ఇలాంటి అంశాలపై గతంలో కూడా పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమర్థవంతమైన చర్యలు కనిపించలేదని ఫిజియోథెరపిస్టులు పేర్కొన్నారు. రోగుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫిర్యాదులను కేవలం స్వీకరించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అర్హతలు, రిజిస్ట్రేషన్లను ధృవీకరించాలని వారు డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఫిజియోథెరపీ కేంద్రాలు, సేవలు అందిస్తున్న వ్యక్తుల అర్హతలు, రిజిస్ట్రేషన్లను పరిశీలించి, నిబంధనల ఉల్లంఘనలు అధికారిక విచారణలో నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత కలిగిన ఫిజియోథెరపిస్టుల వృత్తిపరమైన హక్కులను కాపాడటంతో పాటు, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అర్హత లేని వ్యక్తుల అనధికార ప్రాక్టీస్‌ను అరికట్టి, అర్హత కలిగిన ఫిజియోథెరపిస్టులకు న్యాయం చేయాలి. ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి" అని వారు కోరారు.

# అటవీ శాఖ అధికారులతో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి భేటీ



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిఆగస్టు 12:** బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామిని బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అటవీ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ ఎఫ్‌డీవో విజయ్ ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్ ఎమ్మెల్యేను కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం అటవీ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూబెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వంచేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో అధికారులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సింగరేణి ఆస్తి పాస్తులను దొంగల పాలు కాకుండా చూడండి

**మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ..**



**జనంనినాదం,క్యాతనపల్లి ఆగస్టు 12:** మందమర్రి యాపల్ ఏరియా నుండి బెల్లంపల్లి కి అక్రమంగా సింగరేణి సామాగ్రిని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న ఇంటెలిజెన్స్ గార్డ్ కె. శ్రీనివాసరావు,జూనియర్ ఇన్ స్పెక్టర్ సంజయ్ కుమార్ దాస్ , ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ సాగ శ్రీనివాస్ సెక్యూరిటీ సిబ్బందిని బుధవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలొ జిఎం ఎన్.రాధాకృష్ణ శాలువతో సత్కరించి మాట్లాడుతూ సింగరేణి ఆస్తిపాస్తులను మీరు కాపాడినందుకు ఎంతో ఆనందదాయకంగా ఉందని సింగరేణి ఆస్తిపాస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇటీవల జరిగిన దొంగతనాన్ని సేదించిన సెక్యూరిటీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. నల్ల బంగారం అని పిలవబడే చానా విలువైన ఈ బొగ్గును దొంగలపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, సింగరేణి సొత్తును కాపాడటం అభినందనీయమని,ఎట్టి పరిస్థితుల్లో సంస్థ ఆస్తి దొంగల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భద్రతను మరిన్ని ప్రాంతాల్లో పటిష్టం చేస్తూ సింగరేణి సొత్తును కాపాడు. కోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం సూపరింటెండింగ్ ఆఫీసర్ ఎస్ఓటు జిఎం జి ఎల్. ప్రసాద్,డిజిఎం పర్సనల్ సిహెచ్.అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి,తదితరులు, పాల్గొన్నారు.

# నీటి కష్టాలకు.. చేతిపంపు



**జననినాదం,సిర్పూర్(యు),ఆగష్టు 12:** మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి అవినాష్ చర్యలు చేపట్టారు. ప్రజలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చేతిపంపును బిగించారు. దీంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్న స్థానికులకు కొంత ఊరట లభించింది. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మరిన్ని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈకార్యక్రమంలోని గ్రామపంచాయతీ సిబ్బందిలుఉన్నారు.

## పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ



**జననినాదం,లింగాపూర్ 12:** పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు సిద్ధమవుతున్న యువతీ, యువకులకు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లింగాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఇంటర్ జిరాక్స్ కాపీని సమీప పోలీస్ స్టేషన్‌లోని ఎస్సైకి అందజేయాలని, పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తండ్రిని హత్య చేసి.. మిస్సింగ్ కేసుగా చిత్రీకరణ పథకం ప్రకారం గొంతు నులిమి హత్య

**మృతదేహానికి నిప్పంటించిన కుమారుడు**

**నిందితుడు ఉదయ్ అరెస్ట్**

**హత్యకు ఉపయోగించిన బైక్ స్వాధీనం**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధిఆగస్టు 12:** తండ్రిని పథకం ప్రకారం హత్య చేసి, అనంతరం మిస్సింగ్ కేసుగా చిత్రీకరించిన కుమారుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి భీమిని ఉదయ్ (23)ను అరెస్ట్ చేసినట్లు జైపూర్ సీఐ నవీన్ కుమార్ తెలిపారు..పోలీసుల వివరాల ప్రకారం.. ఉదయ్ ప్రేమ వివాహం చేసుకోవడం అతని తండ్రి లక్ష్మణ్‌కు ఇష్టం లేకపోవడంతో తరచూ కుమారుడిని, అతని భార్యను దూషిస్తూ ఇబ్బందులకు గురిచేసేవాడు. ఈ నేపథ్యంలో ఉదయ్ కిష్టంపేట నుంచి భీమారంలోని తన అమ్మమ్మ ఇంటికి వచ్చి ఉంటున్నాడు. 2025 జూలై 21న లక్ష్మణ్ భీమారంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చి కోడలితో గొడవకు దిగడంతో, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఉదయ్ తన తండ్రిని బైక్‌పై భీమారం శివారులోని గొల్లవాగు ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ తండ్రి లక్ష్మణ్ గొంతు నులిమి హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని చెట్ల పొదల్లో పడవేసి పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం ఏమీ తెలియనట్లు ఇంటికి వెళ్లి, తండ్రి కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులతో కలిసి వెతికినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత చెన్నూర్ పోలీస్‌స్టేషన్‌లో లక్ష్మణ్ అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయించి మిస్సింగ్ కేసు నమోదు చేయించినట్లు వెల్లడించారు. 2025 జూలై 30న గొల్లవాగు అటవీ ప్రాంతంలో మృతదేహం లభించగా, దుస్తులు, చెప్పులు తదితర ఆనవాళ్ల ఆధారంగా కుటుంబ సభ్యులు అది లక్ష్మణ్ మృతదేహంగా గుర్తించారు. ఈ కేసులో 2026 ఆగస్టు 11న భీమారం పోలీస్‌స్టేషన్‌లో ఉదయ్‌ను విచారించగా హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించినట్లు సీఐ తెలిపారు. హత్యకు ఉపయోగించినట్లు నిందితుడు తెలిపిన లిఎరుపు రంగు హీరో గ్లామర్ బైక్ (టిఎస్01ఇబి8338)లిను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాను తండ్రిని హత్య చేసిన ప్రదేశాన్ని చూపిస్తానని నిందితుడు వెల్లడించినట్లు సీఐ నవీన్ కుమార్ తెలిపారు. ఈసమావేశంలో ఎస్ఐ రాజేందర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆషాఢ బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**జననినాదం, మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 12 :** ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రడగంబాల బస్తీలో స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీమతి దామెర విజయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆషాఢ మాసం బోనాల వేడుకల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, నియోజకవర్గంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే అమ్మవారిని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ బండి ప్రభాకర్ యాదవ్ కౌన్సిలర్ కంకటి ప్రణీత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బస్తీ మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఏ సివిల్ కాంట్రాక్టు కార్మికుల వద్ద నుండి డబ్బులు వసుళ్ల చేయలేదు అవాస్తవం...

**సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొంగల తిరుపతిరెడ్డి..**



**జనంనినాదం,క్యాతనపల్లి ఆగస్టు 12:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నుండి సివిల్ కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు సరైనవి కావని బుధవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొంగల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి రెండో తేదీన దేశవ్యాప్త జాతీయ సంఘాలు ఒక్క రోజు టోకెన్ సమ్మె చెయ్యగా వారికి మద్దతుగా సింగరేణి కార్మికులు సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు అని తెలిపారు. దానిలో భాగంగా కాంట్రాక్టర్లకు యూనియన్ నాయకులు నో వర్క్ నో పేమెంట్ సర్క్యులర్లను జారీ చేసి డబ్బులు రికవరీ కాకుండా యూనియన్ నాయకులు తీసుకొచ్చేవారని చెప్పారు. బిల్లులు లేట్ అయినప్పటికీ నెలకు రెండు నెలలకు ఆ అమౌంట్ రికవరీ అయ్యేదని ఫిబ్రవరిలో జరిగిన సమ్మెలో ఆరు నెలలు గడిచినప్పటికిని ఆ బిల్లు రికవరీ కాలేదని ఒక్కొక్క కాంట్రాక్టర్ కి 16 వేల రూపాయలు రికవరీ జరిగిందని ఆరికవారిని కాంట్రాక్ట్ కార్మికుల నుండి 500 రూపాయల చొప్పున తీసుకోవాలని తెలిపారు. కానీ వారి నుండి మేము వేరే ఏ ఉద్దేశంతో గాని డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా యూనియన్ నాయకులు అధికారులు ఆ రికవరీ పేమెంట్ను కాంట్రాక్టర్లకు ఇప్పిచ్చినచో ఈ కాంట్రాక్ట్ కార్మికుల నుండి రికావరీ మేము చేసే అవసరం మాకు ఉండదని యూనియన్ నాయకులు స్పందించి ఈ యొక్క రికవరీ అమౌంట్ ని మాకు ఇప్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బర్ల సదానందం, చంద్రశేఖర్,శ్రీనివాస్, శేఖర్,సాగర్ బాబు, కుమార్,కుంట్ల రవి, పరుశరాములు, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సమష్టి కృషి

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్**



**జననినాదం,తిర్యాణి 12:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రాంచందర్ అన్నారు. బుధవారం తిర్యాణి గ్రామపంచాయతీలో నిర్వహించిన పీసా గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు రోడ్లు, తాగునీరు, వైద్యం, విద్య, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో ఇంకా పలు సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలం, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి సర్పంచ్ మడావి రాజేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణపతి, కూన సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# భజన బృందానికి సన్మానం



**చంద్రుగొండ 12:** వారం రోజుల క్రితం భద్రాచలంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల భజన పోటీలలో పోకలగూడెం భజన భక్త బృందం రెండవ బహుమతి కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం పోకల గూడెం గుడి ఆవరణంలో ఆలయ చైర్మన్ వేడిపోయిన లక్ష్మణ్ వారిని సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనే పోకలగూడెం భజన బృందం రెండో స్థానం కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి స్థాయికి ఎదిగి మరెన్నో విజయాలు లభించి గ్రామ పేరు, ప్రతిష్టను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 12:** జిల్లాలో నెలకొన్న భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూసమస్యపై విచారణ నిర్వహించి, తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కోటపల్లి మండల తహసీల్దార్‌తో కలిసి మండలంలోని ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా పంపిణీ



వ్యవస్థ బియ్యం సరఫరాపై వివరాలను పరిశీలించి రేషన్ డీలర్లకు బియ్యం సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పిడిఎస్ బియ్యం సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తూ, అవసరమైన మేరకు సకాలంలో సరఫరా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల జనరల్ బాడీ సమావేశానికి హాజరయిన ఎమ్మెల్యే

**డోర్నకల్ 12:** దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సూచించారు. మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మండల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



# మండల కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**విద్యార్థులతో ప్రత్యేక ర్యాలీ నిర్వహణ.**

**తుగ్గలి12:** మండల కేంద్రమైన తుగ్గలి నందు విద్యార్థుల సమక్షంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బిజెపి నాయకులు, హర్ ఘర్ తిరంగా కర్నూలు జిల్లా కో కన్వీనర్ తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లో విద్యార్థులు త్రివర్ణ పతాకంతో ర్యాలీలో నిర్వహించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు,అధికారులు ప్రధాన రహదారిపై ర్యాలీ ద్వారా వెళ్లి ఎంపీడీవో కార్యాలయం కూడలి వద్ద ప్రతిజ్ఞను చేయించి మన దేశ విశిష్టతను తెలియపరిచారు. ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. తుగ్గలి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ శాఖల అధికారులు,పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు,బీజేపీ నాయకులు పాల్గొని జాతీయ జెండా



ప్రాధాన్యతను చాటారు. ఈ కార్యక్రమంలో మండల ఎండిఓ విశ్వమోహన్,ఎంఈఓ లు రమా వెంకటేశ్వర్లు,ప్రవీణ,పిడిఓ రామకృష్ణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అగస్టీన్,తిప్పయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్, తుగ్గలి మండల అధ్యక్షులు లక్ష్మన్న, సీనియర్ నాయకులు లక్ష్మణ స్వామి, బ్రహ్మయ్య,ఆటో శేఖర్,రమేష్,చిన్న పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలతో సిద్దిపేట అభివృద్ధిని కుంటుపరిచారు

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట12:** హరీష్ రావు మాట్లాడుతూ అభివృద్ధి ఆగిపోయింది వ్యాపారాలు పడిపోయాయి మళ్లీ మన ప్రభుత్వం రాగానే రెట్టింపు వేగంతో అభివృద్ధి చేసి తీరుతాఆరోగ్యం పట్ల డ్రైవర్లు జాగ్రత్త వహించాలి యోగా, వాకింగ్ చేయాలి.లైట్ మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు మాజీ మంత్రి హరీశ్ రావు సూచన. సిద్దిపేట అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టిందని, గతంలో పరుగులు పెట్టిన అభివృద్ధి నేడు కుంటుపడిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లైట్ మోటార్ వెహికల్స్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ఇన్సూరెన్స్ బాండ్లు పంపిణీ చేశారు. డ్రైవర్లు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, ఏదైనా ప్రమాదం జరిగినా వారి కుటుంబాలు రోడ్డున పడకుండా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎల్ఎంవి సభ్యులందరికీ జీవిత బీమా చేయించినట్లు తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తానని, భవిష్యత్తులోనూ తానే స్వయంగా ఈ బాధ్యత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిద్దిపేట చిన్నబోయింది. రియల్ ఎస్టేట్ పడిపోయింది, వ్యాపారాలు తగ్గిపోయాయి. ఎక్కడ చూసినా టూలెట్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. గతంలో కార్లు, డీసీఎంలకు నెలకు 15 గిరాకీలు వస్తే, ఇప్పుడు కనీసం ఆరేడు కూడా దొరకడం కష్టంగా మారింది. అందరి జీవితాలు ఆర్థికంగా కింద మీద అయ్యాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడైనా రోడ్డుపై ఒక్క గుంత అయినా కనిపించిందా కానీ ఇప్పుడు ఏ రోడ్డు చూసినా గుంతలే దర్శనమిస్తున్నాయి. పాత బస్ స్టాండ్ ను చూస్తుండగానే అద్భుతంగా ఆధునికీకరించి పూర్తి చేశాం. కానీ నేడు 1000 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీ, శిల్పారామం, రైల్వే బ్రిడ్జి, టూరిజం ప్రాజెక్టు పనులు మూడేళ్లుగా ఎక్కడికక్కడే ఆగిపోయి మొండి గోడలతో దర్శనమిస్తున్నాయి. సిద్దిపేటలో అన్ని రకాల చదువులు ఉండాలనే సంకల్పంతో ఎంబీబీఎస్, అగ్రికల్చర్, వెటర్నరీ కాలేజీలు తీసుకొచ్చాం. కానీ కలెక్టరేట్ వద్ద సగం నిర్మించిన వెటర్నరీ కాలేజీని ఈ ప్రభుత్వం కొడంగల్ కు ఎత్తుకుపోయింది. కొత్తవి పెట్టుకోవచ్చు కానీ, సిద్దిపేటలో కడుతున్న కాలేజీని తరలించుకుపోవడం దొంగల పని కాదా. ఈ దొంగ చర్యలను నేను చూస్తూ ఊరుకోను మళ్లీ మన ప్రభుత్వం రాగానే ఈ పనులన్నింటినీ రెట్టింపు వేగంతో పరుగులు పెట్టిస్తా.

# శాతవాహన పీజీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన వీసీ

**కరీంనగర్ 12:** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలో జరుగుతున్న పీజీ ద్వితీయ సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించేందుకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ తో కలిసి విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష గదులను సందర్శించి, హాల్ టికెట్లు, సీటింగ్ ఏర్పాట్లు, హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, చీఫ్ సూపరింటెండెంట్లుకు పలు కీలక సూచనలు చేస్తూ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలనిమాల్ ప్రాక్టీస్/ కాపీయింగ్ కు ఎలాంటి తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట 12:** ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా, వాటికి సర్వే నిర్వహించి హద్దులు పెట్టీ, చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తహసిల్దార్ లను ఆదేశించారు రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని 265 సర్వే నెంబర్ లో గల 6 ఎకరాలు, రాయపోల్ మండల కేంద్రంలోని 729 సర్వే నంబర్ లో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా లో అన్ని మండలాల్లో ప్రభుత్వ స్థలాల రికార్డు లను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఆ ప్రాంతంలో ప్రభుత్వం స్థలం ఎంత, ఎంత ఆక్రమణకు గురైన పూర్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి చుట్టూ పకడ్బందీగా సర్వే నిర్వహించి హద్దులు పెట్టుకుని చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని తహసీల్దారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం గురి కాకుండా, అక్రమంగా కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని



కఠినంగా శిక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఏ పథకం ప్రవేశపెట్టిన అలాగే మండలంలో తహసిల్దార్, పోలీస్, ఇతరత్ర భవన నిర్మాణాలకు ఈ సర్వే నంబర్ లలో అనువైన స్థలాలను ఎంపిక చేసి త్వరలో నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణ మోహన్, సర్వే, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మం వెంకటేశం కు ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**కోహెడ 12:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ వాసి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం వెంకటేశం ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ మొదటిసారిగా కోహెడ మండలానికి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం వెంకటేశం తో పాటు జిల్లాలో కొత్తగా అధికారాలు చేపట్టిన హుస్నాబాద్ నియోజకవర్గంలోని, భీమదేవరపల్లి సర్పంచ్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమార్ ని, బిజెపి జిల్లా కార్యదర్శి పైడిపల్లి పృథ్వీరాజ్ ని, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, బిజెపి రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, విశిష్ట అతిథిగా సికింద్రాబాద్ పార్లమెంటు కన్వీనర్, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, కోహెడ మండలం సర్పంచులుమ్యాకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి తీగలకుంటపల్లి,



సర్పంచ్, కాతం అమూల్య-రాజశేఖర్ రెడ్డి శాంతినగర్ సర్పంచ్, పగిడ సంపత్, మైసంపల్లి, సర్పంచ్. ఈ సన్మాన కార్యక్రమానికి కార్యనిర్వాహకులు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు జాలిగాం రమేష్, బిజెపి సీనియర్ నాయకుడు కోహెడ వార్డు మెంబర్ గుగ్గిళ్ళ శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు ఈ నెల 17న ప్రత్యేక శిక్షణ తరగతులు

**అల్లూరి జిల్లా పాడేరు, ఆగస్టు 12:** ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సంధ్యారాణి ఈ నెల 10న అరకు వ్యాలీలో నిర్వహించిన ఆదివాసీ ఉత్సవాల సందర్భంగా చేసిన ప్రకటన మేరకు, త్వరలో డీఎస్సీ పరీక్ష జరగనున్న నేపథ్యంలో పాడేరు డివిజన్ పరిధిలోని డీఎస్సీ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంతి,తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 10 గంటలకు పాడేరులోని శంకరన్ ఆడిటోరియంలో ఒకరోజు ఓరియంటేషన్, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. గతంలో డీఎస్సీ పరీక్షల్లో టాపర్లుగా నిలిచి, ప్రస్తుతం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఈ ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షా సన్నద్ధత, పరీక్షా విధానం, ముఖ్యమైన అంశాలు, మెరుగైన ఫలితాలు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై వారు మార్గదర్శకత్వం అందించనున్నారని తెలిపారు. డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఈ నెల 17న శంకరన్ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు జరిగే శిక్షణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై ప్రయోజనం పొందాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# మంత్రి తుమ్మలను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు

**కరీంనగర్12:** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) నూతన చైర్మన్లు బుధవారం టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్లు మంత్రికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతన చైర్మన్లను మంత్రికి పరిచయం చేశారు. సహకార సంఘాల అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి చైర్మన్లు అంకితభావంతో పనిచేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు, రైతులకు సమర్థవంతంగా చేరేలా కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలను మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో



ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి(ఊటూరు),గోపు మల్లారెడ్డి(పోరండ్ల),ఒగ్గు దామోదర్(బెజ్జంకి),రొంటాల లక్ష్మారెడ్డి(పచ్చునూరు),గంగుల రాంరెడ్డి(గట్టుదుద్దెనపల్లి),గాజుల మహేశ్ (మెట్ పల్లి), ఊట్కూరి వెంకట రమణారెడ్డి (ఇల్లంతకుంట),నాగిశెట్టి రాజయ్య(మానకొండూర్),గోపగోని బస్వయ్యగౌడ్( గద్దపాక), కీసర సంపత్ (తాడికల్) ఉన్నారు

# 45వ డివిజన్ సమస్యలు పరిష్కరించండి

**మేయర్ కు వినతిపత్రం**

**పాల్వంచ, ఆగస్టు12 :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలోని 45 వా డివిజన్ సమస్యలు పరిష్కరించాలని బుధవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గణేష్ , కమిషనర్ ను 45వ డివిజన్ కార్పొరేటర్ నరేష్ కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యలు వివరించారు. డివిజన్ లోని ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీధిలైట్లు, డ్రైనేజ్ వ్యవస్థ సీసీ రోడ్లు కొన్నిచోట్ల లేవని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి వివరించారు.




Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460